


నల్లని వాచ్ డయలుమీద ఐదుం పావుకు వచ్చాయి ముళ్లు ... అటే చిక్కకళ్లతో చూస్తున్న రాజా ఇంకాస్త చిరచిరలాడాడు.

'ఇవిరా ఆ బ్యాయ్ యింటి వరి స్థితులు. ఇకపోతే ఇక్కడ వెంకటరత్నం వున్నాడో లేదో చూడాలి ... వాడితో ఒక మారు అగుపడ్డానంటే ఇక్కడ పని పూర్తవుతుంది. ఈ మాట ఇద్దరం కలిపి వెళ్దాం.' పారధిగారు తమ యింటి సంగతులు, యింట్లో వాళ్లు ఎలా వున్నదీ, ఊళ్లో ఏమేం జరుగుతున్నది చెప్పి ముగించారు.

రాజామనసు వాటిమీద లగ్నం కావడం లేదు. మొదట్లో ధ్యానముంచి విన్నా షెడ్యూల్ సమయం దాపుకొచ్చే కొద్దీ తగ్గిపోయింది.

అయినా తప్పదు! తనీపూట అటు [illegible] ! ... పాప మీ పాటికి సునంద ఏం చేస్తూ ఉంటుందో! ...

స్నానం చేస్తూండవచ్చు ... లేకపోతే అప్పుడే పొడిబట్టలు కట్టుకొని, మబ్బులు నిండిన ఆకాశం కప్పుక్రింద, గగనంలోకి పొడుచుకుపోయే దేవదారు వృక్షాల వరుస చూస్తూండవచ్చు — పక్కనున్న రోడ్డు మ్మట తన రూపాన్ని వెదుకుతూండవచ్చు...

సునంద !...

డియరెస్ట్ సునంద !...

కానీ ఈ వేళ తను వెళ్లలేడు! రోజూలాగే ఈ వేళ ఆమె కంటి తళుకులను అల్లంత దూరంలోంచే గుర్తుపట్టలేడు. ఆ కంటి వెలుగులు తనహృదయంలో వేసే పిదానాదాన్ని ఈ పూట తను వినలేడు. బుద్ధిగా నాన్నగారిముందు కూర్చుని వుండాలి!...పోనీ!...

'పదే వెళ్లి ముఖం కడుక్కురారా!... అలా తిరిగొద్దాం. వాతావరణం బాగున్నట్లుంది...'

'ఊ' అంటూ ఉలిక్కిపడ్డట్లు చూశాడు ఆలోచనలోంచి తేరుకొని పారధిగారి వైపు...

పారధిగారు తిరిగ్గా పైకప్పుకేసి చూస్తున్నారు. మల్లెపువ్వులాంటి గ్లాస్కోవంచె, తెల్లని ప్లైన్ బనియను... నాలుగవ పడిమీద పడ్డ ఆరాయి, శరీరానికిచ్చిన గంభీరత...కనురెప్పలక్రింద పెద్దరికాన్ని; అనుభవాన్ని సూచించే వల్లిగీతలు ...

'వెళ్లరారా! ... ' మళ్లీ మాట జ్ఞాపకం చేశారు పారధిగారు.

'మీరూ రండి' అంటూ లేచాడు రాజా.

'నువ్వు ముందెళ్లరా చెప్తాన!'

రాజా పొడరు ముఖాని కద్దుకుంటూ మళ్లీ ఆలోచించ సాగాడు—సునంద వైపే మళ్లుతున్నాయి ఆలోచనలు. సునందను చూడలేక పోతున్నానన్న బాధ అవ్యక్తంగ పెరుగులోంచి మనసులో... '.

ఆ మనా హా రోజేకదా !...ఈ పూట కాకుంటె ఏం?...నాన్నగారితోపాటు వెళ్లకుండా ఇటు ఆలోచించడ మేమిటి ? ... తన మనస్సును తనే నిగ్రహించుకోవాలని

చూశాడు. ఆలోచనలు ఆపుకొని మరో వైపు మళ్ళించడానికి చూశాడు.

అయినా ఆగడం లేదు...సాయంత్రం! ... సునంద!...ఏమిటింతగ తన మనస్సు బలహీనమైంది? తను ... ఒక సాయంత్రం...కేవలం ఒక సాయంత్రం సునందను చూడలేకపోతే పోయిన్న దేముంది? ఆ మాత్రానికింత దేవులాట ఎందుకు తన మనసుకో?...

రాజకు స్పష్టంగ తెలిసింది. తనమనసులో ఆ బలహీనత లాంటిది వ్యాపించిందని. ఆ అలవాటును ఓవర్‌కమ్ చేయటానికి చూడ.

టక్ మని మాదు నవ్వుకొని గదికి తాళంవేసి బయల్దేరాడు. సారధిగారు తనముందు హుందాగ నడుస్తున్నారు.

నాన్నగారికి ఈ పంచె, లాల్చీ ఎంతైనా బాగుంటుంది అనుకున్నాడు క్షణం వెనకనుంచి పరీక్షగా చూసి ... అంత హుందాగ తనముందు నడుస్తున్న నాన్నగారివెంట నడుస్తూ అవ్యక్తమైన ఏదో రకపు ఆనందం పొందాడు. తన అభిమానం చూస్తే వారందరికీ ఉన్నతంగా అగుపడుతుంది, తన ఫ్యామిలీ కల్చర్ ఇలాటిది అన్న విషయం తెలుస్తుంది తన తోటివారికి, అన్న అభిప్రాయంలోంచి కలిగే ఆనందం అది!...

సాధారణంగా మున్సిటీమంది రాజా లాంటి విద్యార్థులు ఇదే ఫీలవుతుండడం కద్దు...ఎదురుగా వస్తున్న ఫ్రెండ్సు కళ్ళతోనే అడుగుతున్నారు 'నాన్నా' అని, 'అవును' మెరుపును వ్రాయిస్తూ కళ్ళతోనే జవాబిస్తూ సారధిగారి వెనకాలే నడుస్తున్నాడు రాజా.

సారధిగారికి అప్రయత్నంగ చిర్నవ్వు కలిగింది. తనబ్బాయి ఫ్రెండ్సు, వాళ్ళేమని అడుగుతున్నారో ఆ చూపులద్వారా తనకు తెలుసు. సమాధానమిస్తున్నపుడు ఆ పిల్లవాడి ఎదలో ఎలాటి గర్వం తొణికిసలాడుతుందో కూడ తనకు అనుభవం. అబ్బాయి ఆమాత్రం గర్వం పడడానికి కారణం?... బహాటకానికి పిలుపిస్తున్న సన్నాహం!...

తనూ ఒకనాడు ఇలాటి విద్యార్థే ... ఈ కాలేజి విద్యార్థే...ఈ హాస్టల్లో వున్నవాడే... ఈ రోడ్డమ్మట తిరిగినవాడే ...ఎన్నో అడ్వెంచర్లు తను ఈ కాంపస్ లోనే చేశాడు... ఎన్నో అనుభవాలను తను ఈ ప్రదేశాల్లోనే పొందాడు... చెప్పాలంటే జీవితాన్ని జీవితంగ చూడ్డం నేర్చుకుంది ఇక్కడే. తన యువ్వన ప్రాంగణంలో ప్రతిష్ఠించబడ్డ చలువపందిరి ఈ కాలేజి.

సారధిగార్కి ఉన్నట్లుండి నారాయణ మనసులో మెదిలాడు. నారాయణ అప్పుడు తన హోస్టలు మేటు... ఎంతో దాబుసరిగ వుండేవాడు. లక్షాధికారి బిడ్డలాగ అగుపడేవాడు— అందుకు కావాల్సిన ప్రత్యేక లక్షణాలన్నీ అతనిలో నిండుగ వుండేవి. క్లాసులు ఎగ్గొట్టడం, వచ్చినా పదిహేను నిముషాలు ఆలస్యంగ రావటం, క్లాసు రూములో కంటె బయటున్న చెట్టు క్రింద ఎక్కువ సేపుండడం, అన్నిటికంటె మించి రంగురంగుల ఖరీదైన బట్టలు వేసుకోవడం...ఇవి 'అద్వాన్నుడు స్టూడెంటు' లక్షణాలు...అన్నీ వుండేవి.

అందరూ నాన్న వచ్చిన సంతోషం ఫీలవుతారు. కాని వాడలాకాదు...అతనొచ్చినందుకు, తన్ను చూడాలని ఎంతో తీపి ప్రేమతో, ప్రేమకోరూపిన బాధతో, ఆశతో వచ్చినందుకు ఏడు బాధపడ్డాడు. కారణం?—అతనితండ్రి అతను కనపడే అంతస్తుకు తగినట్లు లేకపోవడం... వో సేదసైతులాగ రావడం...

తర్వాత తెలిసింది!... కమ్యూనిటీని బట్టి ఇచ్చే స్కాలర్‌షిప్పు మొత్తం ఖరీదైన బట్టలక్రింద మారుతూన్నాదని. మిగిలిన క్లాసు ఎగ్గొట్టడం లాంటి విలాసాలు అంతఖర్చులో కూడుకున్నవి కావు.

పాపం!...అతనేమయ్యాడో, అసలు పాసయ్యాడో లేదో కూడా తెలియదిప్పటికి.

ఎంతో విచిత్రమైన వ్యక్తిత్వాలెన్నెన్నో వుంటుంటాయి ఈ కళాశాల ఆవరణల్లో.

సారధిగారు భారంగా నిట్టూర్చి, ఆ ఆలోచనలోంచి తేరుకొని హాస్టల్ కాంపౌండ్ దాటి బయటకొచ్చారు.

మౌనమూనారు సారధిగారు...

రాజకూడ ఆగాడు. అతనికళ్ళు తండ్రెందుకు ఆగాడన్న ధ్యాసకూడ లేవు. ఎదురుగ్గా అగుపడే పడమరస్టేషను రోడ్డుకేసి దీనంగా వున్నాయి. రోజూ ఈ దారమ్మట తను, ఈ వేళతోనే, హాయిగా, సునందను చూసే ఆనందంతో, కళ్ళతో మాట్లాడే సంతోషంతో నడిచేవాడు. కాని ... ఈ రోజు...ఇప్పుడు... విధిగ తండ్రివెంట వెళ్ళాలి!...వేదన!. నాన్నగారు నిద్రపోయుంటె ఎంతో బాగుండేదికదూ!...

సారధిగారు అడుగులు కదల్చారు. యాంత్రికంగా వాలుగడుగులు అతని వెనకాలేవేసి హఠాత్తుగ ఆశ్చర్యపోయాడు రాజా.

నాన్న...ఇటు...పడమర స్టేషనువైపు ...సునంద ఇంటిరోడ్డువైపు అడుగులు వేస్తున్నారు.

'ఇటెటు నాన్నా!'

'పనుంది రాజా...అలా హాయిగా పొలంగట్లకేసి షికారుకు వెళ్దాం.'

'ఏ...ఏమిటి?...ప...పనా?. ఎప్పటిపని?' 'మనస్సు తత్తరపడుతూ నిశ్శబ్దంగా ప్రశ్నించింది రాజాను.

మొదటిమారు గుండె బిరుక్కుమంది. నెమ్మదిగ నడుస్తున్నాడు.

నాన్నకు ఈ దార్లో పనేమిటి?... తను నడిచేదార్లో ... తన సునంద తన కోసం కాచుకు చూచేదార్లో...

'ఏరా బాబూ! ఎప్పుడైనా ఈదారమ్మట వచ్చావా?...'

తక్కున సారధిగార్ని తేరిపార చూశాడు రాజా. ఏ ఉద్దేశంతో అడిగారు ఆప్రశ్నను ...తన విషయం తెలుసా?...సారధిగారి ముఖం అగుపడ్లేదు.

'ఏరా!' మరోమారు అడిగారు సారధిగారు.

'ఆ...వస్తుంటాను...ఊహు...లేదు... ఎప్పుడో ఒకప్పుడు' ఏదో సమాధానాన్ని అతికిస్తూ చెప్పాడు రాజా.

నిజంగా నాన్నకేదో తెలిసిన లాగుంది ...కాకుంటె...

'ఈదారి చాలా బాగుంటుంది కదూ! ...ముఖ్యంగా ఇలా మబ్బులు పట్టినప్పుడు. ఈ పచ్చనిచెట్లు ఇంకా పచ్చగ, ముదురుగ అగుపడుతున్నపుడు... కొద్దిగ పడ్డ వర్షం తాలూకు రోడ్డుపై నిలువున్న నీళ్ళు మబ్బి ప్రతిబింబిస్తున్నపుడు, ఇంకా... లెటెట్ ... చాలా బాగుంటుంది

[illegible] సారథిగారి కంఠంలో అగోచరమైన ఆర్ద్రత, సింహావలోకనంతో కూడుకున్న భావుకతా మార్దవత, స్పష్టంగా ధ్వనించాయి.

'అవున్నాన్నా !... బావుంటుంది.'

'అవుతే మరి ... వస్తుంటావా ఇలా సాయంత్రంపూట...'

రాజాలో మళ్ళీ గుండె స్పీడు హెచ్చింది. నిశ్శబ్దంగ నడువసాగడు ... నిజంగా నాన్నేదో ఉద్దేశంతోటె అడుగుతున్నాడు.

'తప్పకుండా రావాలోయ్...ఈ ప్రకృతి సౌందాన్ని తప్పక గమనించాలి. మనిషికి భగవంతుడు ప్రసాదించిన పాఠశాలరా ఇది. ఇందులో అందరూ పాఠాలు నేర్వలేరు. ఏ కొందరో తప్ప... ఈ ప్రకృతిలో దాగిన భాషను అందరూ అర్థం చేసుకోలేరు. కొందరికీ మాత్రమే ఈ ప్రకృతి పలుకులు వినపడేది...అది కూడా అలవాటునుబట్టి, అభిరుచినిబట్టి పెరుగుతూ వస్తుంది ... అది నువ్వు సంపాదించుకోవాలిరా !...'

అయినా రాజా హాయిగా నిట్టూర్పు విడువలేక పోయాడు. నిజంగా నాన్నకేదో తెలిసివుంది. అంచేతే పరోక్షంగ ప్రశ్నలు గుప్పిస్తున్నాడు. నాన్నవిధానం, కవిగా వున్నపేరూ తనకు తెలుసు!...

సారథిగారు ఆ పిమ్మట ఏం మాట్లాడలేదు. ఇద్దరూ నిశ్శబ్దంగా పోసాగారు. సారథిగారు మధ్య మధ్య తలెత్తి, నల్లటి ఆకాశాన్ని, చెట్లఆకుల సందులగుండా చూడసాగారు.

# చెట్టు-కొమ్మ-పండు

రాజా మనస్సు మరోవైపుంది.

సునంద ఇప్పుడు మొదటిసంవత్సరం చదువుతోంది. ఆమె కాలేజిలో అడుగు పెడుతూనే అందరి దృష్టిని ఆకర్షించిందనే చెప్పుకోవాలి...తనూ మొదట్లో ఆమె వెనకాల పడేవాడు. కాని ఆమె యితన్ని గుర్తించలేదు. ఎంతోమంది ఈ ఆవరణలో, తమ నాగరికత పైత్యాన్ని, కవిత్వపు కపిత్వాన్ని తాము నడుస్తుంటె ప్రదర్శిస్తుంటారు. గుంపులుగ కారిడార్లో నిలబడి తమ రాకపోకలుకు యిబ్బందినిస్తూ, తమ చూపులుకోసం తాపత్రయపడుతూ అవస్థపడుతుంటారు. ఎవర్నని గుర్తించడం ? ... రాజా తన గుర్తింపుకోసం ఆలోచించి, నెగటివ్ విధానంలో అడుగుపెట్టి ప్రయత్నించాడు. అందరికంటె పెద్ద కామెంట్సు వేశాడు. కొన్ని బాధాకరంగ వున్నపుడు ఆఅమ్మాయి వెనక్కు చూసేది...అక్కడ నలుగురైదుగురు అబ్బాయిలు కన్పడేవారు ... తల వంచుకొని వెళ్ళిపోయేది...

సునందలో కళాత్మకుడైన రాజా కలలుగనే లక్షణాలన్నీ పోటపోసి నట్లున్నాయి...తన ఊహలన్నీ చక్కెర సునంద అన్న పాలలో కలసిపోయినట్లు అతనికి తోచేవి...అతని దృష్టికి ఆమె ప్రబంధ నాయిక. సుందర చందన శిలాతలాలపై హేలగ పవ్వళించి సుతారాంగ వీణమీటే గంధర్వ కన్య...అతని హృదయంలో ప్రక్క అతనికి తెలియకున్న ఆనాధం ఆమె దర్శనంతోటె అగుపడి నెమ్మదిగ నిండుకున్న భ్రాంతి కలుగసాగింది.


తమ డిపార్టుమెంటు ఇనాగురల్ ఫంక్షనులో మొట్టమొదటి సారిగ తను ఆమె గుర్తింపులో కొచ్చాడు...ఆ గుర్తింపు వ్యతిరేక విధానంలో రాలేదు. తనపట్ల గౌరవంతోకూడిన గుర్తింపును పొందాడు. ఆ పిమ్మట తరచూ లైబ్రరీలోకాని, డిపార్టుమెంటు కారిడార్లోకాని కళ్ళు కలుసుకొనేవి ... నాలుగు కళ్ళూ పరిచయ భావంతో, చూపులు కలుపుకొనేవి ... వాళ్ళు మారు నచ్చిన గ్రూపుసాంగు అవకాశం తనను పావనుణ్ణి చేసింది. అనూహ్యమైన అదృష్టాన్ని ప్రసాదించింది. తను లీడ్‌చేసే ఆ పాటలో సునందకూడ గాయని ...

ఆ పరిచయాన్ని యథాశక్తిగ ప్రస్తుతం సద్వినియోగ పరచుకుంటున్నాడు ... అప్పుడు తనెక్కువగా ఆమెతో మాట్లాడలేక పోయినా, తనగురించి ఆలోచన ఆమె మనసులో తుమ్మెదరాగం విప్పిందని అర్థం చేసుకున్నాడు...ఆదేవాలు ...

ఓ యువకుని పట్ల యువతిలో అవ్యక్తమైన భావనతో కలిసి సాగే ఆలోచనె పక్వమైందంటె ప్రేమ ...

అప్పట్నుంచి రోజూ ఐదున్నరయ్యేసరికి సునంద ఇంటిదారి పట్టాడు...ఈ ఇళ్ళు టౌనుకు కాస్త దూరంలో పడమరస్టేషను కావల, చాలా తక్కువగ అందంగ కట్టబడి వున్నాయి. మరి కాస్తదూరం పోతే చక్కని పచ్చిపొలాల పిల్లగాలులతో పసార లాడుతూ అగుపడుతాయి. పట్నంలో అయితే పరద్దీతో అయితే తల నిట్టపోతుందో అక్కడమాత్రం అనుపడదు...సాయంత్ర మయ్యేసరికి సోదరి కోళ్ల కూతలు, స్పష్టంగ వినపడే కాకిగుంపుల అరుపులు. ఆ మూలన్నున్న కొన్నిపాకల్లో నుండి మానవక్షుద్బాధ పూరణార్థం పైకిరేగే మందేకట్టెల నిట్టూర్పులాటి పొగ, సంపూర్తిగ పల్లెసీమ అందాన్ని ప్రసాదిస్తుంది.

రోడ్డు ప్రక్కనే సునంద వాళ్ళున్న డాబా వుంది... సునందా వాళ్ళు అద్దెకు తీసుకున్నట్లున్నారు, ఆయింటి ఆవరణలో



పెరిగిన రెండుమూడు పోకచెట్లు ఆ యింటి వయస్సును తెలుపుతున్నాయి. కాని యింటికి ఎప్పటికప్పుడు వెల్ల వేయించడంతో క్రొత్తగ, ఆ లేతపసుపు వర్ణంలో అందాల నీనుతోంది. దార్లో పోయేవాళ్ళు స్పష్టంగా ఆయింటి కిటికీ దగ్గరివాళ్ళకు అగుపడ్తారు...మాటలు కూడ వినపడుతాయి. రోజూ ఆ దొరమ్మాటి సునందను చూడటానికి రాజు సాయంత్రం పూట్ల షికారు కొచ్చేవాడు అలా ఇంకాస్త ముందుకెళ్ళి పరిసైరు కాధారమైన బావిగట్టులోని పెద్ద చెట్టుక్రింద చీకటిపడేదాక కూర్చుండి, చీకటిపడ్డాక వీధిలైట్లు తననీడను పొడుగ్గా పరుస్తూ, అంతలోనే ముందు బల్ని తుంచేస్తూంటె చూసుకుంటూ రూము కొచ్చేవాడు. పోయేసమయంలో డాబాపై, తిరిగి వచ్చేసమయంలో తన పాట వింటూ కిటికీవద్ద సునందాదేవి సందర్శనం !...

ఇద్దరూ దాదాపు అక్కడి కొచ్చేశారు...

ఉన్నట్టుండి, వో పెద్ద నిట్టూర్పు సారథిగారు విడిచారు...

రాజు టక్కున సారథిగారివైపు చూశాడు.

ఆయన తదేకంగ సునంద ఇంటికేసి చూస్తున్నాడు.

రాజు గుండెలో మొదటి సంశయం మళ్ళీ రొద పెట్టింది.

సునంద ఎర్రంచు, క్రింకిల్ ప్యాకో చీరను కట్టుకొని, ఎర్రని పైటను వ్రేలికి చుట్టుకుంటూ పచార్లు చేస్తోంది ...తమనే చూస్తున్నట్లు ఆ చూపులు చెప్తున్నాయి.

ఆ యింటిదగ్గరగా వచ్చేశారు.

సునంద తమకు, తము సునందకు స్పష్టంగ అగుపడుతున్నారు. సునంద క్షణంసేపు వీరికేసి చూసింది. రాజు వెంట మరో క్రొత్త వ్యక్తి, తండ్రిలా అగుపడే వ్యక్తి వుండటంతో కాస్త తత్తరపడి చటుక్కున ప్రక్కకుమరలి గబ గబా మెట్లుదిగి క్రిందకు పోయింది.

సారథిగారు రాజుకేసి తల త్రిప్పారు. ఆయన కళ్ళల్లో, పెదవుల్లో చిన్న చిర్నవ్వు — ఆ అమ్మాయిని గుర్తించినట్లు లాంటిది — మెదలింది.

రాజు ఈ మారు మరీ గాభరాపడి పోయాడు లోలోపల... ఆ చిర్నవ్వెందుకో అర్థంకాలేదు.

నాన్నగారికి తన విషయం బాగా తెలిసి పోయినట్లుంది. తనను పరీక్షించడానికి ఇలా బయల్దేరినట్లుంది.

లేకపోతే హఠాత్తుగ నాలుగింటికి ఉత్తరం పత్తరంలేకుండా దిగడం, వెంటనే టౌనుకైనా వెళ్ళకుండా ఇలా బయల్దేరడం ... ఇక్కడ ఇలా పరీక్షిస్తున్నట్లు చూడడం ...

ఏ వెధవాయి తెలిపిస్తుంటాడు తనవిషయాన్ని ? ... నాన్న అడిగితే ఏమని చెప్పాలి ? ... ఏ క్షణాన అడుగుతాడు నాన్న ? ...

సునంద ఇంటినిదాటి వో పదడుగులు ముందుకు వచ్చారు.

అప్రయత్నంగ ఇద్దరూ తలల్ని వెనక్కు త్రిప్పారు.

వెనకాల గుమ్మంనుండి వారికేసి చూస్తున్న సునంద టక్కున ప్రక్కకు తప్పుకొంది.

అప్రయత్నంగానే రాజుకేసి చిర్నవ్వుతో చూశారు సారథిగారు ఈ సారి మరింత గాభరాపడి పోయాడు రాజు.

వెళ్ళి పొలంగట్టుల్లోని ఆ పెద్ద చెట్టుక్రింద కూర్చున్నారు. రాజు కూర్చున్నాడన్న మాటేగాని, మనసు మనసులో లేదు... నాన్నగారు ఏమని అడుగుతారు తనను ?...తనేమని సమాధానమివ్వాలి?...

మే మిద్దరం ప్రేమించుకుంటున్నాం అని సమాధాన మివ్వనా ? ... ఆ సమాధానాన్ని నాన్నగారు వింటారా ? ... తమ ప్రేమను హర్షిస్తారా ?...

అసలిందాక తను సునందతో ముఖాముఖీ ప్రేమనుగురించి మాట్లాడనేలేదు. మరెలా ప్రేమించుకుంటున్నామని సమాధాన మివ్వగలడు. కేవలం తను అనుకుంటున్నాడు సునంద తన్ను ప్రేమిస్తోన్నదని... అది భ్రమ అవుతే ? తన ప్రేమ విఫలమవుతే ?

కాదు !... ఎప్పటికీ, ఏనాటికీ కాదు.

కూరలూ గుణాలూ :

## ఆగాకరకాయ

ఆగాకరకాయ కూర త్రిదోషహరమయినది. మిక్కిలి అగ్నిదీప్తి నిస్తుంది. కళ్ళకు మంచిది. దేహపుష్టినిస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది—మూలవ్యాధి, గుల్మం, ఎక్కిళ్ళు, కాసశ్వాసలు, క్రిమి, కుష్ఠు, ప్రమేహం వీనిని ఉపశమింపజేస్తుంది. ముఖ్యంగా క్షయ, గుల్మ, వ్రణ, గళరోగులకిది మిక్కిలి పథ్యమయినది.

ఈ ఆగాకరకాయలను సమంగా మధ్యకు రెండేసి ముక్కలుగా కోసి నువ్వుల నూనెలోవేసి—కొన్నాళ్ళపాటు నూనె బాగా ఎర్రబడేటంత వరకూ ఎండలో వుంచి— ఆ నూనెలో దూది తడిపి గాయాలపై పూసినట్లయితే అవి శీఘ్రంగా మానుతాయి.

ఆగాకరాకు చూర్ణం లేదా రసం లేదా కషాయం — కఫం, దగ్గు, గుల్మం, హృద్రోగం, క్రిమి, కుష్ఠు, తలనొప్పి వీనిని తగ్గించును. పుళ్ళను గాయాలను మాన్పును. చూర్ణపు మోతాదు పూటకు 2 మొదలు 4 చిన్నముల ఎత్తువరకు — కషాయపు మోతాదు పూటకు 2 మొదలు 3 తులముల ఎత్తువరకు — రసపు మోతాదు పూటకు 2 మొదలు 3 తులముల ఎత్తువరకు.

సేకరణ:– ఆకుండి నారాయణమూర్తి

35 సం. అనుభవం

వరి బీజము బుడ్డలు బీజచుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

వివరములకు:

రావ్ అండ్ క్రో ఆసుపత్రి

గౌలిగూడ సియబస్‌డిపో ఎదుట, హైదరాబాద్-12

ఆఫీస్ ఫోన్: 42870. ఇంటిఫోన్: 45426.




ఉచితము ! ఉచితము !

తెల్ల మచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు ఆయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయుండి. వివరాలకు.

Western India Co., (V.N.)
P.O. Katri Sarai (Gava)






రైల్వే స్టేషన్ వద్ద: రామాలయం వీధి.



తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టం లేదు. కాని మా "కేశ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రూ. 10/-

Western India Co., (S.N.)
P.O. Katri Sarai (Gaya)


# చెట్టు-కొమ్మ-పండు

సునంద తనను ప్రేమిస్తున్నది. తనను అభిమానిస్తున్నది. ఇద్దరూ ఒకర్నొకరు అంతర్గతంగా ఆరాధించు కుంటున్నారు. సునంద కళ్ళు తనకు ఆ ప్రేమను అతి సులభంగ పట్టిస్తున్నాయి, మనస్సును కళ్ళు దర్పిస్తాయి అన్నది నిజమవుతే. సునంద తన్ను ప్రేమించ లేదనుకోవడం కేవలం మూర్ఖత్వమౌతుంది. సునంద క్లాసులో వున్నా, కారిడార్‌లో అంత దూరంలో తన పలుకులు వినపడ్డాయంటే చాలు చటుక్కున లెక్చరరు పైనుండి కారిడార్ వైపుకు కళ్ళు త్రిప్పుతుంది... తను అగుపడుతూనే ఆ కళ్లలో వెలుగు నిండుతుంది...సిగ్గుతో క్రిందకు వాలి పోతాయి.

ఇదంతా ప్రేమకాక మరేమిటి?...

సారధిగారు గంభీరంగా ఏదో తీవ్రంగ ఆలోచిస్తున్నట్లు కూర్చుని వున్నారు. రాజులో అవ్యక్తమైన భయం రేగింది. ఆ తీవ్రాలోచన తమనుగురించి కాదు కద !...ఏమని ఆలోచిస్తుంటారు. నా ప్రేమకు, పెళ్ళికి వివాదాలు కలిగి స్తారా ?...తమ ప్రేమను హర్షించేవారుగే అయితే ఈ తీవ్రాలోచన ఎందుకు?...

రాజు అరచేతుల్లో కొద్దిగ చెమట పట్టింది.

ఆకాశంలో నల్లని మేఘాలొక్కొ, ఒక దానిక్రింద కొకటి వస్తున్నాయి. అవు న్నర మాత్రమే అయినా చీకటి అలుము కొంటోంది. వృషభాద్రి మెట్లమీద దీపాలప్పుడే వెలిగాయి. గోపురం బల్బుల కాంతి అస్పష్టంగవుంది.

ఇద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు. ఒకరు గాఢ ఆలోచనలోనూ మరొకరు తీవ్ర ఉద్విగ్నతలోనూ కూర్చునివున్నారు. అప్పుడప్పుడు నాన్నగారేదైనా మాట్లాడు తారేమో అన్న భావంతో అటుప్రక్కకు చూసిన రాజు, ఆ గంభీరాకృతిని చూసి చూపులు త్రిప్పుకుంటున్నాడు.

పర్వతమెచ్చే సూచన బాగా అగుపడింది.

'ఇక వెళ్దామా నాన్నా !' అనే లేచి పోదు.

'ఊఁ?' ఆలోచనల్లోంచి తేరుకొని రాజువైపే చూశారు సారధిగారు...

'వెళ్దామా ?'

నెమ్మదిగ నో నిముషమయ్యాక లేచారు. మెడత్రిప్పి ఆకాశాన్నంతా చూసారు... నెమ్మదిగ అడిగారు కొడుకును.

'ఏరా ! ఏం మాట్లాడకుండా కూర్చుండి పోయావ్?'

'ఏముంది నేను మాట్లాడ్డానికి ?... నిజానికి మీరే చెప్పాలి. కాని ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ వుండిపోయారు.' ఆమాట ఏమంటారో అన్న ఉద్దేశంతో అన్నాడు రాజు.

'ఆ ఏదో జ్ఞాపకానికొస్తే !...ఎలా అని ఆలోచిస్తూండి పోయాను.

ఎలా ?... ఏమిటి ఎలా ??... రాజు మనస్సు మరోమారు స్తబ్దమై పోయింది.

పొరపాటున సునంద కిటికీవద్ద అగుపడుతుందేమో ... అగుపడకుంటే బాగుణ్ణు ... తను కూనిరాగాలు తీయకుండా నిశ్శబ్దంగా నడిచాడంటే సునంద తప్పకుండ రాదు.

గంట క్రితం ఇదే రాజు సునందను ఇవ్వాళ చూడలేనన్న బాధతో గిలగిల్లాడాడు...ఇప్పుడు అగుపడుతుందేమో అన్న సంశయంతో గిలగిల్లాడుతున్నాడు.

సునంద ఇంటిప్రక్కకు వచ్చేశారు.

ఇంటి బయట గార్డెన్‌లో నిలుచుని చెట్లకు ఏదో కట్టిస్తున్నది సునంద. వసారాన ముందో ముందుకుబడ్డ ఆ వెంట్రుకల మీద ముఖానికి ఎంతో అందాన్నిస్తోంది ... ఆ పెదవులపైన వెలిగే చిరునవ్వు, ఆ బల్బు కాంతిని మించివుంది.

తాము నిశ్శబ్దంగా పోతున్నారు కాబట్టి సునంద ఇటు చూడదు. నాన్న ఏమీ అనుమానించడు, అనుకున్నాడు రాజు...అయినా బిక్కుబిక్కు మంటూనే వున్నాడు...వాళ్ళు ఎందుకో వెళ్తుంటారు. వాళ్ళు మామూలుగ ఇటుప్రక్కకు తిరిగి నప్పుడు గుర్తుపట్టకుండ కేవలం చూస్తుంటారు ... అందులో అసాధారణమేమున్నది ?...అన్న ఊహ రాజుకు తోచలే...రాజు తన నాన్నగారికేసి చూశాడు.

సారధిగారు తదేకంగా అటే చూస్తున్నారు.

రాజు మరోమారు మనసులో తడబడ్డాడు.

ఉన్నట్లుండి అడిగారు సారధిగారు.

'ఒరే బాబూ! ఇప్పుడిక్కడ దితరున్నారా!'

ఆ ప్రశ్న ఎందుకు వేశాడో అసలే అంతు పట్టలేదు. గుండె ఈ అసందర్భపు ప్రశ్నతో గుబగుబ లాడింది. అపుడే సునంద ఇటు వో మారుచూసి చూపు మరల్చుకొంది.

'తెలీదు...ఏం నాన్నా ?'

'ఏం లేదు. ఏదో జ్ఞాపకాని కొస్తేనూ ?...'

ఆ జ్ఞాపకాని కొచ్చిందేదో తను ఆ మాత్రం అర్థం చేసుకోలేడా ?. మనసులో శపించుకున్నాడు. 'ఏ పాపాత్ముడు ఈ విషయాన్ని నాన్నకు తెలిపాడో వాడికి బ్రతుకంతా ఎమ్మెస్సెమ్మే కావాలి ... పుట్టగతుల్లేకుండా పోవాలి...'

సునంద ప్రేమైనా నిశ్చయంగా తెలిసివుంటే విషయం వేరు ... దురదృష్టవశాత్తూ అది నిశ్చయంగా తేల్లేదు ... అనవసరంగా నాన్న అనుమాన పడ్డమూ, ఇదేనా చదువంటూ తిట్టడమూను...

ఈ మారు తన్నుతానే తిట్టుకున్నాడు రాజా ...

ఆ మరునటిరోజు ఉదయం వెంకటరత్నంను కలిశాక నాన్న వెళ్ళిపోయారు.

కాని రాజా మనస్సులో ఆ అసందిగ్ధ భయం, భావం నిలిచిపోయింది.

* * *

మూణ్ణెళ్ల తర్వాత...

తను వేసంగి సెలవుల్లో వుండి, బి.ఎ. ఫలితాలకు ఎదురుచూసి సంతోషంగ ఊపిరి పీల్చుకున్న పిమ్మట ఒకనాడు ఎలా మొదలుపెట్టాలో, ఏమని చెప్పాలో తెలియక తికమకపడి చివరకు వో ఉత్తరంలో తన విషయం సునంద విషయం వ్రాసి, తమ ప్రేమ విషయం తెలిపి తండ్రిగారి టేబిలుమీద వుంచి ఉద్విగ్నతతో తన గదిలో కూర్చునివున్న రాజాకు అరగంటయ్యాక సారథిగారి వద్ద నుండి పిలుపు వచ్చింది'

భయం భయంగ లోపలకు అడుగు పెట్టాడు రాజా.

కాస్సేపయ్యాక సారథిగారు గంభీరంగ తలెత్తి కొడుకుకేసి చూశారు.

ఆ కళ్లలో చిర్రుబ్బులాటవి వున్నట్టు తోచి రాజా తలవంచుకున్నాడు...

నెమ్మదిగ గొంతు పెగల్చుకొని సారథిగారు అడిగారు. 'ఆలోచించుకొనే ఈ నిశ్చయానికి వచ్చావా ?'

తల ఎత్తకనే ఊఁసాను.

'చూడు! ఏ నిశ్చయానికైనా రావడానికి ఆత్మశుద్ధి ముఖ్యం. అలాగే ఏంచైనా చేస్తున్నపుడు కూడ త్రికరణ శుద్ధితో ఆలోచించడం అవసరం... నువ్వు చదువు. ప్రేమించు మరేదైనా చేయి. కాని చేయడానికి ఆ చెప్పానే త్రికరణశుద్ధి. అది అవసరం...అది నీలో వుందా ?...'

'వుందనే నమ్ముతున్నాను.'

'మళ్లీ ఆ చప్పుడేమిటోయ్?...'

'అదే!...వుంది. తప్పకుండ వుంది.' సంపూర్ణ హృదయ విశ్వాసం ఉట్టిపడే గొంతుతో అన్నాడు.

'గుడ్ !...అయితే కంగ్రాచ్యులేట్ చేయమంటావ్ !...సరే కాని పిచ్చెలా గుంటుంది?... ఆ పూట డాబాపై అగుపడ్డామె అంటూ వ్రాశావు ఎవరో గుర్తులేదు.'

వివరాలన్నీ, ఊపిరి పీల్చుకొని హాయిగా చెప్పాడు రాజా.

'నాన్నా ! మీరేమనుకోనంటే వో విషయం అడగనా ?...'

'అడుగు !'

'అప్పుడు మా యిద్దరి విషయం ఎవరు చెప్పారు నాన్నా మీకు ?...మమ్మల్ని పరీక్షించడానికి వచ్చారే అప్పుడు...'

నిశ్చింతగ రాజా కళ్లలోకి చూశారు సారథిగారు. 'నిజం చెప్పమంటావా?... అప్పుడు కాని, ఇప్పుడు కాని మీ విషయం నా కెవరూ చెప్పలేదు ... అంతకుమించి మిమ్మల్ని అసలు పరీక్షించడానికి అసలు రాలేదు...ఏవో నా జ్ఞాపకాలను నెమరు వేసుకోడానికి మాత్రమే వచ్చాను...పూర్ కిడ్స్...వేరేవిధంగ తీసుకొని భయపడ్డారు.'

'ఏమిటి?... నిజమేనా? ... ఏం జ్ఞాపకాలు నాన్నా ?...' కుతూహలంగా అడిగాడు రాజా.

'ఎందుకు లేవోయ్ అవన్నీ...నేనూ నీలాగే అక్కడ చదువుతున్న రోజుల్లో జరిగినవి, తండ్రి వచ్చేవ్ కా[illegible] కొడుకు వయ్యావు...దట్సనఫ్!...'

అర్థంకాక విరుత్సాహంగా చూశాడు రాజా.

సారథి చెప్పారు... 'తిరుపతి కెప్పుడు వచ్చినా, యూనివర్శిటీనుంచి ఆ దార్లో నెప్పుడు చూసినా పాతజీవితం గుర్తొస్తుందిరా! ... సునంద వున్నదే అదే ఇంట్లోనే నా జూనియర్ ఒకమ్మాయి వుండేది...రోజూ డాబాపైన అగుపడేది ...దార్లో పోతున్న వాళ్లను, అటు ఆకాశం దార్లో పోతున్నవాళ్లనుచూస్తూ ఆ సంధ్యారుణకాంతిలో మిల మిల లాడుతుండేది...పూర్ ఫెగర్ను... దార్లో నేను పోతున్నపుడు, ఎప్పుడైనా చూపులు కల్సుకొంటే, నన్ను చూట్టానికి అక్కడ వుందని భ్రమలో పడేవాడిని ... అఫ్‌కోర్స్ నా భ్రమంతా ఒకనాడు కరిగిపోయిందనుకో ... తమాషాగ జీవితంలో ప్రేమనే ఆ ఎండమావి దగ్గరకు ప్రయాణంచేసిన అనుభవం మాత్రం మిగిలింది...ఆ రోజు ఆ సాయంత్రం అలా మనసులో మెదిలింది ఆ డాబా, ఆ అమ్మాయి ... అలా వెళ్లిచూసి వద్దామని బయల్దేరాను. అదృష్టవశాత్తూ ఆనాడూ అదే డాబాపై వో చక్కని అమ్మాయి అగుపడింది ... అంతేనోయ్...నిన్ను పరీక్షించడానికి కాదు ఆ పూట వచ్చింది ... అసలిప్పుడే నీ ఉత్తరంవల్ల తొలిమారుగ తెలుస్తోంది మీ విషయం.

'ఒరే బాబూ!' ఇంట్లోనుంచి తల్లిగారి గొంతుక వినిపించింది.

'వస్తున్నా నమ్మా' రాజా గొంతులో అదో అవ్యక్తమైన భారం ధ్వనించింది.

'[illegible]! ... మీ అమ్మకు మాత్రం చెప్పకు ... తెలిసినా నవ్వి కొట్టిపడేస్తుందనుకో...వేళాకోళం చేయడం ఎక్కువౌతుంది...అంతే !...'

గుమ్మం దాటుతున్న రాజా వెనక్కు తలత్రిప్పి చూశాడు. ఆ చూపులో ... 'మనమంతా ఒకేపార్టీ-నాన్నా...నాకు వేరే చెప్పాలా ?...' అన్న భావన అగుపడింది సారథిగార్కి. ●